జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లి ఆర్డీవో మధుమోహన్ | మంథని ఆర్డీవో హనుమనాయక్ | జిల్లా విద్యాధికారి డీ.మాధవి | జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి | జిల్లా సంక్షేమాధికారి రవుఫ్‌ఖాన్ | డీఆర్‌డీవో శ్రీధర్ | జడ్పీ సీఈవో శ్రీనివాస్ | జిల్లా సహకార అధికారి శ్రీమాల | డీపీవో చంద్రమౌళి | డీపీఆర్‌వో అయూబ్‌ఖాన్ | జిల్లా మైనార్టీ అధికారి మీర్జా మహమూద్ | జిల్లా అటవీ అధికారి శివయ్య | పశు సంవర్ధకశాఖ అధికారి రవీందర్‌రెడ్డి

ఉపాధికల్పనాధికారి తిరుపతిరావు | కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్ | సీ సెక్షన్ సూపరింటెండెంట్ బండ ప్రకాశ్ | ఈ సెక్షన్ సూపరింటెండెంట్ పుష్పలత | నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ | పెద్దపల్లి సీఐ అనిల్ | రామగుండం ఆర్డీవో సీనియర్ అసిస్టెంట్ లంజబి | ఏడీ ఎస్‌లిండ్ ఎల్ఆర్ఎస్ శ్రీనివాసులు | గోదావరి రెస్క్యూ టీం కన్వీనర్ వంశీ | సురేందర్, సీసీ పెద్దపల్లి కలెక్టర్ | పెద్దపల్లి ఏసీపీ మహేశ్ | గోదావరిఖని ఏసీపీ శ్రీనివాసరావు | ఎంపీవో సుదర్శన్

ఉత్తమ సేవలకు సత్కారం

పెద్దపల్లి జిల్లాలోని ఉత్తమ సేవలందించిన అధికారులకు గణతంత్ర వేడుకల సందర్భంగా శుక్రవారం కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ ఆధ్వర్యంలో సత్కారం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికలు, వరదల్లో, ప్రత్యేకాధికారులుగా అందించిన సేవలను గుర్తించి 175మందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. – పెద్దపల్లి, జనవరి 26 (నమస్తే తెలంగాణ)

మదినిండా మువ్వన్నెల జెండా

- ఘనంగా 75వ గణ తంత్ర వేడుకలు

జిల్లా వ్యాప్తంగా 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, కుల సంఘాలు, పార్టీ కార్యాలయాల్లో జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పెద్దపల్లి : పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

పెద్దపల్లి: విద్యార్థినుల నృత్యాన్ని తిలకిస్తున్న జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, జనవరి 26(నమస్తే తెలంగాణ): పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో డీఎంవో ప్రవీణ్, ఉన్నత శ్రేణి కార్యదర్శి పృథ్వీరాజ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హమాలీలకు దుస్తులు పంపిణీ చేశారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ డా. దాసరి మమతారెడ్డి హాజరు కాగా, కమిషనర్ వెంకటేశ్ జెండాను ఎగరవేశారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు మున్సిపల్ చైర్‌పర్సన్ బహుమతులు అందజేశారు. వైస్ చైర్ పర్సన్ సుల్తానా మొబిన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, పాల్గొన్నారు.

పెద్దపల్లి జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ మండిగ రేణుక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పీ సీఈవో శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

అకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, అధికారులు వీక్షించారు. గోదావరిఖని స్నేహ ఆర్ట్స్ అకాడమీ, పెద్దపల్లి ట్రినిటీ మోడల్ ప్రైమరీ, పెద్దపల్లి జడ్పీహెచ్ఎస్ (బాలికల) ఎంజేపీ, సుల్తానాబాద్ కేజీబీవీ, గోదావరిఖని జూనియర్ కళాశాల, పెద్దపల్లి గాయత్రి హైస్కూల్ విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. యూ ట్యూబ్ ఫేమ్ ఆర్ఎస్ నంద (సదయ్య) స్టాండప్ కామెడీ షో నవ్వుల పువ్వులు కురిపించింది.

సుల్తానాబాద్‌రూరల్: అన్ని పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో చైర్మన్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండాలు ఎగురవేశారు.

ఓదెల, జనవరి 26 : తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో సత్తయ్య, విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో రాజయ్య, ఎస్ఐ శ్రీధర్, ఈవో సదయ్య త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. ఎంపీపీ , జడ్పీటీసీ, మల్లన్న ఆలయ చైర్మన్ పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్: పెద్దపల్లి ఎంపీడీవో రాజు, తహసీల్దార్ రాజ్‌కుమార్ జెండా ఎగురవేశారు. ఎంపీపీ స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీవో సుదర్శన్, ఏపీవో రమేశ్‌బాబు, జేఈ రాజయ్య ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, జనవరి 26: మండలంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సంపత్, జడ్పీటీసీ తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష-అనిల్, తహసీల్దార్ జాహెద్‌పాషా, ఎంపీడీవో రామ్మోహనాచారి, సర్పంచ్ శ్రీదేవిరాజు, ఉపసర్పంచ్ కర్ణాకర్‌రావు, ఎంపీటీసీ సువర్ణ-రాంచంద్రం, విండో చైర్మన్లు రాంచంద్రారెడ్డి, పురుషోత్తం ఉన్నారు.

మంథని, జనవరి 26: ఆర్డీవో హనుమానాయక్, తహసీల్దార్ రాజయ్య, ఎస్ఐ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునస్వామి, విండో సీఈవో అశోక్‌కుమార్, ఆర్టీసీ డీఎం రాజశేఖర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకర్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రసాద్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ సుమలత, ఎంపీపీ శంకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ అనంతరెడ్డి ఉన్నారు.

మంథని రూరల్: 34 పంచాయతీల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ముత్తారంలో ఎస్ఐ మధుసూదన్‌రావు, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో శ్రీనివాస్, పీఏసీఎస్ సీఈవో ప్రసాద్, ట్రాన్స్‌కో ఏఈ హనుమాన్‌దాస్, ఏపీఎం పద్మ, వెటర్నరీ డాక్టర్ రేఖ, వైద్యుడు అమరేందర్‌రావు, జెండాలను ఆవిష్కరించారు.

జూలపల్లి : మండల ప్రజాపరిషత్‌లో ఎంపీడీవో వేణుగోపాల్ రావు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బషీరొద్దీన్, వ్యవసాయ శాఖలో ఏవో ప్రత్యూష, విండోలో చైర్మన్ వెంకటయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకటకృష్ణ పతాకాలు ఎగురవేశారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి గణిత పోటీలకు ఎంపికైన పదో తరగతి విద్యార్థినులు శ్వేత, విఖిత, గణిత ఉపాధ్యాయులు శ్రీకాంత్‌రెడ్డి, కమలకు సర్పంచ్ నరసింహం శాలువా కప్పి సన్మానించి బహుమతులు అందజేశారు.

పెద్దపల్లి కమాన్, జనవరి 26: జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ , పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయస్థానంలో జిల్లా జడ్జి హేమంత్‌కుమార్, సబ్‌కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి అర్జున్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుదర్శన్ జెండా ఎగురవేశారు.

ధర్మారం, జనవరి 26: నంది మేడారం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, తహసీల్దార్ రజిత, ఎంపీడీవో జయశీల, ఎస్ఐ సత్యనారాయణ, సర్పంచ్ జితేందర్‌రావు, ఎంఈవో ఛాయాదేవి, మార్కెట్ కమిటీ కార్యదర్శి సరోజ, ఏవో పూర్ణిమ జెండా ఎగురు వేశారు.

ఎలిగేడు: ఎంపీడీవో, తహసీల్ కార్యాలయాల్లో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, తహసీల్దార్ స్వర్ణ జెండా ఎగురవేశారు. ఎంపీపీ స్రవంతి ఉన్నారు.

గోదావరిఖని, జనవరి 26: గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆర్జీ1 బ్రాంచ్ ఆధ్వర్యంలో కార్యదర్శి పోచం పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్జీ1 జీఎం ఆఫీస్, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. ఆర్జీ-1లో ఉత్తమ ఉద్యోగులు లింగయ్య, మల్లయ్య, తిరుపతయ్య, మోహన్‌రెడ్డి, మొండి, రాజయ్య, తాజొద్దీన్, వెంకటస్వామి, ఉత్తమ సింగరేణియన్ భగవాన్ రెడ్డి, అధికారి అనిల్‌ను సన్మానించారు.

కమాన్‌పూర్, జనవరి 26: తహసీల్దార్ మోహన్ రెడ్డి, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంఈవో సంపత్‌రావు, ట్రాన్స్‌కో ఏఈ రాజేంద్ర కుమార్, ఏవో ప్రమోద్‌కుమార్, ఎస్ఐ రాములు, ఏపీఎం శైలజా శాంతి, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రావు, ఏఎంసీ చైర్మన్ రాజలింగు పతాకాలను ఎగురవేశారు. సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఎంపీటీసీ వెంకటస్వామి బహుమతులు అందజేశారు.

రామగిరి, జనవరి 26: ఆర్జీ3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాణీ రుద్రమదేవి స్టేడియంలో జాతీయ పతాకాన్ని ఆర్జీ3 జీఎం సుధాకర్‌రావు ఆవిష్కరించారు.

రామగిరి, జనవరి 26: ఎంపీడీవో రమేశ్, ఎంపీపీ దేవక్క జెండా ఆవిష్కరణ చేశారు. జడ్పీటీసీ శారదాకుమార్, వైస్ ఎంపీపీ శ్రీదేవి, ఎంపీటీసీ శ్రీనివాస్, మండలాధ్యక్షుడు ఉన్నారు.

కోల్‌సిటీ, జనవరి 26: లయన్స్‌క్లబ్‌ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో లయన్ భవన్‌లో అధ్యక్షురాలు విజయలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీపీఐ కార్యాలయంలో నగర కార్యదర్శి కనకరాజ్ జెండాను ఆవిష్కరించారు. 11వ డివిజన్ కార్పొరేటర్ ప్రకాశ్ సంజయ్‌నగర్, జ్యోతినగర్, కృష్ణానగర్‌లో జెండా ఆవిష్కరించారు.

జ్యోతినగర్, జనవరి 26: ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్‌పాండు ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో జెండాను ఆవిష్కరించారు. ఉద్యోగులకు బిజినెస్ యూనిట్ హెడ్ మెరిటోరియస్ అవార్డుఅందజేశారు. సీఐఎస్ఎఫ్, ఐసీహెచ్, భద్రతా అధికారులను సత్కరించారు. రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ప్లాంటు ఎస్ఈ విజేందర్ జెండా ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం, 1104, 327 యూనియన్‌ప్రతినిధులు, రామగుండం రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ రవీందర్ జెండాను ఎగురవేశారు.

యైటింక్లయిన్‌కాలనీ జనవరి 26 : ఆర్జీ-2 ఏరియా జీఎం సూర్యనారాయణ అబ్దుల్ కలాం క్రీడా మైదానంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు.

ఓసీపీ-3 నుంచి హెడ్‌ఓవర్‌మెన్ శ్రీనివాస్, డ్రిల్ ఆపరేటర్ బానేశ్, వకీలుపల్లి గని నుంచి సపోర్ట్‌మాన్ నారాయణ, జనరల్ మజ్దూర్ సాగర్, సీహెచ్‌పీ శంకర్, ఉత్తమ సూపర్‌వైజర్‌గా వర్క్‌షాప్ ఫోర్‌మన్ సంపత్ కుమార్, ఉత్తమ అధికారిగా ఓసీపీ-3 మేనేజర్ మేశ్, సింగరేణియన్‌గా ఓసీపీ3 ఆపరేటర్ అలీని సన్మానించారు.

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 26: ఆర్ఎఫ్‌సీఎల్ ఉత్పత్తిలో 50శాతం యూరియా తెలంగాణకు అందిస్తున్నట్లు ఆర్ఎఫ్‌సీఎల్ సీఈవో అలోక్ సింగల్ అన్నారు. రామగుండం ఫెర్టిలైజర్ కెమికల్ లిమిటెడ్ ప్రాజెక్టులో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్‌కే ఝా ఉన్నారు. రామగుండం సీపీ రెమో రాజేశ్వరి కమిషనరేట్‌లో జెండాను ఎగురవేశారు. గోదావరిఖని అదనపు జిల్లా న్యాయస్థానంలో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసరావు, మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్‌లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్ జెండా ఎగురవేశారు.

మంథని: మున్సిపల్‌లో జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, కమిషనర్ మల్లికార్జునస్వామి

పెద్దపల్లి: మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్‌కు కప్ అందజేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ డా.దాసరి మమతారెడ్డి

ధర్మారం: నంది మేడారం జూనియర్ సివిల్ కోర్టులో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న జడ్జి రాణి

పెద్దపల్లి రూరల్: పెద్దపల్లి మండలపరిషత్‌లో జెండావందనం చేస్తున్న ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్, అధికారులు

గోదావరిఖని : జెండావందనం చేస్తున్న జీఎం చింతల శ్రీనివాస్

జ్యోతినగర్ : సీఐఎస్ఎఫ్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎన్టీపీసీ ఈడీ

గోదావరిఖని : ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

ఫర్టిలైజర్‌సిటీ : జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఆర్ఎఫ్‌సీఎల్ సీఈవో అలోక్ సింగల్

ఫర్టిలైజర్‌సిటీ : జాతీయ జెండాను ఎగురవేస్తున్న రామగుండం సీపీ రెమో రాజేశ్వరి

యైటింక్లయిన్‌కాలనీ : జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న ఆర్జీ-2 ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ

జెండా పండుగకు వెళ్లొస్తూ మృత్యుఒడికి

- బైక్ అదుపుతప్పి యువకుడి తలకు గాయం
- అక్కడికక్కడే దుర్మరణం
- కరీంగనగర్-సిరిసిల్ల బైపాస్ రోడ్డులో ప్రమాదం
- హెల్మెట్ ఉంటే బతికే అవకాశం

బైర శేఖర్ (ఫైల్)

రాంనగర్, జనవరి 26: రిపబ్లిక్ వేడుకల్లో పాల్గొని బైక్‌పై తిరిగొస్తున్న యువకుడు అనుకోని రీతిలో మృత్యుఒడికి చేరాడు. బైక్‌పై అతివేగంగా వస్తూ.. అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొట్టి ప్రాణాలు కోల్పోయాడు. తలకు బలమైన గాయం కావడంతోనే చనిపోగా.. హెల్మెట్ పెట్టుకొని ఉంటే బతికే అవకాశం ఉండేదని స్థానికులు చర్చించుకోవడం కనిపించింది. కరీంనగర్ వన్‌టౌన్ పోలీసుల వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం చామనపల్లికి చెందిన బైర శేఖర్(23) కరీంనగర్ జిల్లాకేంద్రం విద్యానగర్‌లో తల్లిదండ్రులతో ఉంటున్నాడు. గణతంత్ర దినోత్సవం కోసమని శుక్రవారం ఉదయం శేఖర్ తన బంధువులు కుమార్, సాయికుమార్, అమరవాడ శివకుమార్‌తో కలిసి బైక్‌లపై రామకృష్ణ కాలనీ వెళ్లాడు. వేడుకల అనంతరం బైక్‌పై ఒక్కడే తిరిగి వస్తున్నాడు. కరీంనగర్ – సిరిసిల్ల బైపాస్ రోడ్‌లో ఐటీ టవర్ సమీపంలో మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పింది. డివైడర్‌పై నుంచి దూసుకెళ్లి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. ఈ ఘటనలో శేఖర్ తల సిమెంటు దిమ్మెకు తగిలి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించాడు. అతడి వెనుక మరో బైక్‌పై వస్తున్న కుమార్ జరిగిన విషయాన్ని కుటుంబసభ్యులకు తెలిపాడు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న శేఖర్ తల్లి లక్ష్మి, రక్తపు మడుగులో ఉన్న కొడుకు మృతదేహాన్ని చూసి బోరున విలపించింది. కాగా పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం కరీంనగర్ దవాఖానకు తరలించారు. శేఖర్ తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సరిలాలు తెలిపారు.

సమ్మక్క జాతరపై నేడు సమావేశం

కోల్‌సిటీ, జనవరి 26: గోదావరిఖని శివారు గోదావరి నది వద్ద ఫిబ్రవరిలో జరిగే శ్రీ సమ్మక్క, సారలమ్మ జాతరకు సంబంధించి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ నాగేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, నిర్వాహకులు హాజరు కావాలని కోరారు.

మ్యూజియం సందర్శన

పెద్దపల్లి, జనవరి26: కలెక్టరేట్‌లోని మ్యూజియంను సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. దర్శనీయప్రాంతాలపై చరిత్ర పరిశోధకుడు సునీల్ వివరించారు.

ప్రపంచంలో గొప్ప రాజ్యాంగం మనదే

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు, ఆర్డీవో మధుమోహన్

పెద్దపల్లి టౌన్, జనవరి 26: ప్రపంచంలో గొప్ప రాజ్యాంగం మనదేనని ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మధుమోహన్ జతీయ జెండాను ఆవిష్కరించగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. అంబేద్కర్ చైర్మన్‌గా రాజ్యాంగ పరిరక్షణ పరిషత్‌ను 1949 నవంబర్ 26న ఎంపిక చేసుకొని1950 జనవరి 26న గణతంత్ర వేడుకలు జరుపుకోవడం గర్వకారణమన్నారు. డీసీపీ డాక్టర్ చేతన, ఏసీపీ మహేశ్, సీఐ అనిల్, ఎస్ఐ మహేందర్, సివిల్‌సప్లయ్ కార్యాలయంలో ఎమ్మెల్యే జెండా ఎగురవేశారు. .

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా

కాల్వశ్రీరాంపూర్, జనవరి26: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. వెన్నంపల్లి లో మన ఊరు మనబడి నిధులు రూ.23 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్, ఈజీఎస్ నిధులు రూ.21 లక్షలతో నిర్మించిన జీపీ భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఎంపీపీ సంపత్, జడ్పీటీసీ తిరుపతిరెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ దేవేందర్, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ సదయ్య, ఉప సర్పంచ్ రమేశ్, మాజీ సర్పంచ్ మల్లయ్య పాల్గొన్నారు.

దళిత బాంధవుడు కేసీఆర్

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

జెండా వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, జనవరి 26: దళితులు సమాజంలో గొప్పగా బతకాలని దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిన దళిత బాంధవుడు తొలి సీఎం కేసీఆర్ అని రామగుండం మాజీ శాసన సభ్యుడు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ కొనియాడారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిలక్‌నగర్ ఆటో యూనియన్, సీనియర్ సిటిజెన్ కార్యాలయం, ఎల్‌బీ నగర్, కేసీఆర్ కాలనీ, బస్టాండ్ కాలనీ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాలను ఎగురవేసి మాట్లాడారు. రాష్ట్ర కార్యదర్శి విజయారెడ్డి, జడ్పీటీసీ నారాయణ, కార్పొరేటర్లు రాజేశ్, భాస్కర్, వేణుగోపాల్, శివకుమార్, నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచన విధానాలకు అనుణంగా కేసీఆర్ పాలన

పెద్దపల్లి, జనవరి 26(నమస్తే తెలంగాణ): డా. బీఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానానికి అనుగుణంగా పాలించింది రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆరేనని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పేర్కొన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడారు. జడ్పీటీసీ నారాయణ, నాయకులు విజయ రెడ్డి, మురళీధర్ రావు, నారాయణదాసు మారుతి, నవీన్, జహీద్ పాషా, రమేశ్, శ్రీనివాస్, సంధ్యా రెడ్డి పాల్గొన్నారు.

రూ.40 కోట్లతో త్వరలో లక్ష్మీనగర్ అభివృద్ధి

కోల్‌సిటీ, జనవరి 27: గోదావరిఖనిలోని ప్రధాన వ్యాపార, వాణిజ్య కేంద్రమైన లక్ష్మీనగర్‌లో రూ.40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు రామగుండం నగర పాలక సంస్థ మేయర్ అనిల్‌కుమార్ చెప్పారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరరై మాట్లాడారు. కమిషనర్ నాగేశ్వర్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్పొరేటర్లు సుమలతారాజు, కవిత, సరోజని, జంగపల్లి సరోజన, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్, ఎస్ఈ చిన్నారావు, అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, సూపరింటెండెంట్ మనోహర్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఇన్నోవేషన్ అవార్డు గ్రహీతకు సన్మానం

రామగిరి, జనవరి 26: తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కలిసి చేపట్టిన విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు-2024కు పన్నూరు వాణి పాఠశాల విద్యార్థి విక్రమ్ ఆవిష్కరించిన రైతు కాంతి రాష్ట్ర స్థాయి అవార్డు పొందింది. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విక్రమ్‌ను సర్పంచ్ పద్మాతిరుపతి సత్కరించారు. జడ్పీటీసీ శారద, వైస్ ఎంపీపీ శ్రీదేవి, ఉపసర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యం

సుల్తానాబాద్‌రూరల్, జనవరి 26:గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యమని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షురాలు, గర్రెపల్లి సర్పంచ్ వీరగోని సుజాత-రమేశ్‌గౌడ్ అన్నారు. గర్రెపల్లి లో ఈజీఎస్ నిధులు రూ. 20లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని శుక్రవారం పాలకవర్గం, గ్రామస్తులతో కలిసి సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. ఎంపీటీసీ అనూష, విండో చైర్మన్ సందీప్‌రావు, వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ మధుకర్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి మృతి

ఓదెల, జనవరి 26: కొలనూర్‌కు చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి బావు ఎల్లయ్య (74) రోడ్డు ప్రమాదంలో శుక్రవారం మృతి చెందాడు. ఎల్లయ్య శుక్రవారం కరీంనగర్‌లో కొడుకుల వద్దకు వెళ్లి తిరిగి కొలనూర్‌కు వస్తుండగా గుంటూరుపల్లి రైల్వే బ్రిడ్జి దగ్గర లారీ ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు.

సుల్తానాబాద్‌లో చోరీ

సుల్తానాబాద్, జనవరి 26: పట్టణంలోని స్వప్న కాలనీలోని ఓ గృహంలో దొంగలు చోరీ చేశారు పోలీసులు తెలిపిన ప్రకారం , స్వప్నకాలనీలో ఉంటున్న శివనాథుని శోభారాణి పది రోజుల క్రితం కరీంనగర్ లోని ఓ దవాఖానకు వెళ్లగా ఆమె చిన్న కుమారుడు ఇంటివద్ద ఉన్నారు. వారం రోజుల క్రితం తాను కూడా హైదరాబాద్ వెళ్లగా దుండగులు ఇంట్లోకి ప్రవేశించి 27 తులాల బంగారం, రూ.38 వేల నగదు అపహరించారు. శుక్రవారం ఇంట్లో జరిగిన చోరీని గమనించిన బాధితులు ఫిర్యాదు మేరకు ఎస్ఐ విజేందర్ కేసు నమోదు చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

తెలుగులో ఉచిత ఖుర్ఆన్ కొరకు
ఫోన్ చేయండి
1800 572 3000
సమస్యలన్నిటికీ పరిష్కారం దైవసందేశం ద్వారానే సాధ్యం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్